



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

మంగళవారం | 12 ఆగస్టు 2025



## జోరువానలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ



4 లో...

# ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యత

### ఆర్థిక సంక్షోభంలోనూ పేదల ఆరోగ్యానికి పెద్దపీట
### 36 మందికి రూ.27.73 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు
### చెక్కుల పంపిణీలో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చేస్తున్న సహాయమే దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. సోమవారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన నివాసంలో 36 మంది లబ్ధిదారులకు రూ.27.73 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించడం తమ ప్రభుత్వానికి ఇబ్బందిగా ఉన్నప్పటికీ వైద్యం కోసం ఖర్చు చేసుకున్న ప్రజలకు సహాయం చేయటానికి ఎల్లవేళలా ముందు ఉంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కొండపి నియోజకవర్గంలో రూ.4.67 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు. మరోవైపు వైద్య రంగాన్ని బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి చెప్పారు. ప్రభుత్వాసుపత్రులలో సిబ్బందిని నియమించి సౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. గుండెపోటు వచ్చిన వెంటనే స్టెమీ ద్వారా మారుమూల ప్రాంతాల్లోనూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ప్రతి పౌరుని ఆరోగ్య వివరాలను డిజిటలైజేషన్ చేయబోతున్నామన్నారు. దీనికి బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.





## గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధికి చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న

ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధికి చర్య లేవని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి పెంపుదల చేయుటకు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలతో చెల్సుకున్న ఒప్పం దాలు, లబ్దిదారులు, ప్రైవేటు భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధి పెంపు చర్యలు గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రి జయంత్ చౌదరి వివరణ ఇచ్చారు. దేశంలో గ్రామీణ ప్రాంతాలతో పాటు అన్ని ప్రాంతాలలోని వారికి నైపుణ్యాభివృద్ధి పెంపుదలకు పిఎం కుశాల్‌వికాస్ యోజన, జం సిక్షన్ సంస్థాన్, నేషనల్ ట్రైనింగ్ ప్రమోషన్ స్కీం, క్రాఫ్ట్ మెన్ ట్రైనింగ్ స్కీం మొదలగు పథకాలను పారిశ్రామిక శిక్షణ సంస్థల ద్వారా కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ పలు ప్రభుత్వ సంస్థలతో అమలుచేయుచున్నదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఆధునిక సాంకేతికలను వృత్తిపరమైన నైపుణ్యాలను ప్రజలకు కలుగజేస్తున్నట్టు వెల్లడించారు.





8 లో...

శ్రీశైలంలో అతిథిగృహం నిర్మాణానికి శంకుస్థాపన



## కమిషనర్ వెంకటేశ్వరరావుకు పదోన్నతి

### స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా అవకాశం కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
### కమిషనర్‌కు అభినందనలు తెలిపిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరపాలకసంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావుకు స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా పదోన్నతి లభించింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో ఈ అవకాశం లభించింది. ప్రస్తుతం గ్రేడ్-1 క్యాడర్‌లో కమిషనర్‌గా వెంకటేశ్వరరావు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గ్రూప్ - 1 డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా 2018లో మున్సిపల్ శాఖలో విధుల్లోకి చేరారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా నగర కమిషనర్ వెంకటేశ్వరరావుకు పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా ఒంగోలు మున్సిపల్ అధికారులు, సిబ్బంది కమిషనర్‌కు పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు.





ఢిల్లీలోని బాబా ఖరక్‌సింగ్ మార్గ్‌లో నూతనంగా పార్లమెంట్ సభ్యుల కోసం నిర్మిస్తున్న ఎంపి ఫ్లాట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీతో కలిసి గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి పార్లమెంట్ హౌస్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఎంపి మాగుంట సత్కరించారు.

## నేడు ఇరిగేషన్,డ్రైనేజీ అధికారులతో సమీక్ష



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్:అమృతలూరు మండలం,కూచిపూడి లాకుల దగ్గర, ఇరిగేషన్ శాఖా,డ్రైనేజి, అధికారులు తో సమీక్ష సమావేశం.వేమూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రతినిధి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం కూచిపూడి ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు వేమూరు ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు సమక్షంలో సాగునీటి అధికారులు దయనే అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొంటారన్నారు. కావున వేమూరు నియోజకవర్గ పరిధిలోని వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డి సి)లు,టి సి లు,ప్రాజెక్టు కమిటీలు,వేమూరు నియోజకవర్గం పరిధిలో నాయకులు, కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మీ సమస్యల ను తెలియచేయవలసిందిగా వారు కోరారు.



## ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం: శివప్రసాద్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గ్రామాలను అభివృద్ధి పరచడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కనగాల గ్రామంలో యాదవపాలెం నుండి నేషనల్ హైవే వరకు ఎంజిఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ నుండి 40 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయల గ్రాంట్ తో నియోజకవర్గంలోని ప్రతి మరుమూల ఉన్న గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు మంత్రి అనగాని సాయా శక్తుల కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, నడింపల్లి సొసైటీ అధ్యక్షులు సనక శ్రీనివాసరావు, మతి శీను, వీరంకి వెంకట శివ, సొంటి కోటయ్య, ఆల రాధాకృష్ణ యాదవ్, ఈవోపీఆర్డి శ్రీనివాసన్, తహసిల్దార్ పద్మావతి, పంచాయతీ ఏఈ నాయక్, డి ఈ, కార్యదర్శి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి సర్వే నిర్వహించాలి: ఎంపిడివో

అద్దంకి, మేజర్‌న్యూస్: ఇంటింటి జోర సర్వే ప్రతిరోజు నిర్వహించాలని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. మండలంలోని చెరువు కొమ్ము పలెం గ్రామంలో జరుగుతున్న జ్వర సర్వే ను ఆయన సోమవారం పరిశీలించారు. కాలానుగుణ వ్యాధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ఇంటి ఆవరణలోనీ తొట్లు ఖాళీ డబ్బాలలో నీళ్లు నిలువ లేకుండా చూడాలన్నారు. డాబాల పైన ఉన్న నీటి ట్యాంకులపై, రోళ్లపై మూతలు ఏర్పాటు చేసుకోవా లన్నారు. ఇబ్బందికర పరిస్థితి ఉంటే తనదృష్టికి తీసుకురాన్నారు. ఆయన వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జునరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి యువకుడి దుర్మరణం

అద్దంకి, మేజర్‌న్యూస్:విద్యుదాఘాతానికి యువకుడు దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని ధర్మవరంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన నాగేంద్రకుమార్ ఆదివారం రాత్రి ధర్మవరంలో జరిగిన వివాహానికి సంబంధించి ఆర్కెస్ట్రా నిర్వాహకుడి గావెళ్ళాడు. అర్ధరాత్రి సమయంలో వర్షం కురవటంతో డీజే సౌండు బాక్కు లపై పరదాపట్టలు కప్పాడు. వర్షం అనంతరం పరదా పట్టలు తొలగి స్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. స్థానికులు గమనించి అతడ్ని హుటాహుటిన అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరీక్షించిని వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ప్రకటించారు. మృతునికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. మృతుని తండ్రి కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# వృద్ధులు, మహిళల ఫిర్యాదులు వేగవంతంగా పరిష్కరించాలి: ఎస్పీ

**సూర్య ప్రతినిధి బాపట్ల**

వృద్ధులు, మహిళల పిర్యాదులు అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్నారు. జిల్లాలోని నలుమూలల నుండి వచ్చిన 54 మంది అర్జీదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించారు. వృద్ధాప్యంతో నడవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బల్లికురవ మండలంకు చెందిన ఆలకుంట గురవయ్య అనే వృద్ధుడు ఎస్పీ కార్యాలయానికి రావడంతో, విషయం తెలుసుకున్న



ఎస్పీ స్వయంగా ఆయన వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆస్తిని ఇద్దరు కుమారులకు సమానంగా పంచి, కొంత భాగాన్ని తన అవసరాల కోసం ఉంచుకున్నానని, అయితే పెద్ద కుమారుడు ఆ భాగాన్ని దక్కించుకునేందుకు ఇబ్బందులు కలిగిస్తున్నాడని వాపోయారు. ఎస్పీ తక్షణమే సంతమాగులూరు సీఐ కి ఫోన్ చేసి, పూర్తి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని వృద్ధుడికి భరోసా కల్పించారు. మహిళలు, వృద్ధులకు సంబందించిన ఫిర్యాదులను ముఖ్య ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోపు చట్టపరిధిలో విచారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సంపూర్ణ నివేదికను జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు.

## ఐఇసి క్యాంపెయిన్ ప్రారంభించిన డిఎంహెచ్ఓ



బాపట్ల మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశానుసారం బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లో భాగమై న డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి,ఎయిడ్స్ (దిశ) ఆధ్వర్యం లో జిల్లాలో ఇంటెన్సిఫైడ్ ఐ ఇ సి క్యాంపెయిన్ సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జాతీయ యూత్ డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడు తూ జిల్లా లో నేటి నుంచి అక్టోబర్ 11 వ తేది వరకు వారానికి ఒక థీమ్ చొప్పున 8 వారాలు 8 థీమ్స్‌తో జిల్లాలోని కమ్యూనిటీ లో హెచ్ఐవి నియంత్రణ కొరకు, హై రిస్క్ గ్రూప్ కోసం పని చేస్తున్న టార్గెటెడ్ ఎన్జి ఓస్, లింక్ వర్కర్ స్కీమ్ వాళ్ళు జిల్లా లోని పాఠశాల, కళాశాల లోని విద్యార్థినీ విద్యార్థులకు, పట్టణాలలో గ్రామాలలో ర్యాలీలు, సమావేశాలు, కళాజత కార్యక్రమాలకు ద్వారా డోర్ టు డోర్ క్యాంపె యిన్‌లు, ప్రభుత్వ జిల్లా, ఏరియా ఆసుపత్రుల వద్ద నిర్వహించి హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.డై డెమో మరియమ్మ, ప్రోగ్రామ్ ఆఫీ సర్స్, డిస్ట్రిక్ట్ లెప్రసి, ఎయిడ్స్ టిబి అధికారి డాక్టర్ షేక్ మహమ్మద్ సాదిక్, జిల్లా క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ జానీ భాష, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక ఐ సి టి సి/పి పి టి సి టి/డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్స్, స్థానిక ప్రివెన్షన్ యూనిట్ ఎన్జి ఓస్ పాల్గొన్నారు.

## నేడు శారదా ఐటిఐ కళాశాలలో జాబ్‌మేళా




రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పరిసర ప్రాంత నిరుద్యోగ అభ్యర్థులకు నేడు ఉదయం 10 గంటలకు రేపల్లె శారద ఐటిఐ నందు మెగా జాబ్ మేళానిర్వహించబడుతుందని కళాశాల కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ సోమవారం తెలిపారు.ఈ మెగా జాబ్ మేళా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్, మోడల్ కెరీర్ సెంటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు శారద ఐటిఐ సంయుక్త నిర్వహణలో ఈ జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ అన్ని గ్రూపులు, ఐటిఐ అన్ని గ్రూపులు, పాలి టెక్నిక్ , బీటెక్ అన్ని గ్రూపులు, బి ఫార్మసీ అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చును అన్నారు.విద్యార్థులు క్వాలిఫికేషన్ అనుసరించి అభ్యర్థులు కంపెనీలను సెలెక్ట్ చేసుకుని ఇంటర్వ్యూ నందు అర్హత సాధించి ఉద్యోగాలను సాధించాలని కోరుకుంటున్నామన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు కంపెనీవారు ఆఫర్ లెటర్ వెంటనే ఇస్తారని అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజ రయ్యేటప్పుడు తమ క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లు ఒరిజినల్ ఒక సెట్టు జిరాక్స్ కాపీ దానితోపా టు ఒక బయోడేటా , ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో తమ వెంట తీసుకురావాలని సూచించారు. నేడు జరగబోయే జాబ్ మేళాలో అభ్యర్థులు విజ యం సాధించి ఉద్యోగాలు పొందాలని మన సారా కోరుకుంటున్నానని కరస్పాండెంట్ కోరారు.

## విషజ్వరాల నేపథ్యంలో ఫీవర్ సర్వే



నగరం, మేజర్‌న్యూస్: సరైన వైద్య పరిజ్ఞానం లేకుండా స్వీయ వైద్యం చేయరాదని, అలాచేస్తే హాని కరమైన పరిస్థితులకు దారితీస్తుందని ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రెబ్బా జాన్‌ప్ర సాద్ అన్నారు. సోమవారం విష జ్వరాల నేపద్యంలో మండల పరిధిలోని పెద్ద వరం, జిల్లేపల్లి గ్రామాల్లో నిర్వహించి న ఫీవర్ సర్వే, శానిటేషన్ డ్రైవ్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, ఆరోగ్యకరమైన వెచ్చని ఆహారాన్ని తినడం వలన వైరల్ ఫీవర్‌ను తగ్గించవచ్చన్నారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆయా సచివాలయాల్లో నిర్వహి స్తున్న ఫీవర్ సర్వే, శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొని ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ప్రతి ఇంటికీ వెళ్ళి పరిస రాల్లో నీరు నిల్వలేకుండా తొలగించి, దోమల ఉధృతిని అరికట్టేందుకు ఫాగింగ్ చేయించారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచి వాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కర్లపాలెంలో ఘనంగా తిరంగా ర్యాలీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ కర్లపాలెం, బాపట్ల ఆధ్వర్యంలో హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు బీజేపీ నాయకులు కలసి కర్లపాలెంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. తొలుత విద్యార్థులకు జాతీయ పతాకం విశిష్టతను ఓబిసి బాపట్ల జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు వివరించారు.ఈ కార్యక్రమంలో హైవెండ్ హైస్కూల్ డైరెక్టర్ పెదమల్లు చాందిని ,బీజేపీ మండల అధ్యక్షులు పిట్టు సాంబిరెడ్డి, నాయకులు కొండారెడ్డి అనిల్ కుమార్,కన్వీనర్ కొమ్మనబోయిన మణి యాదవ్,కొట్రా రామకృష్ణ, బాల నారాయణ, షేక్ కరిముల్లా ,పిట్ల శ్రీనివాసరెడ్డి, రావి సుభాష్ రెడ్డి,ప్రోగ్రాం ఇంచార్జి బన్నారవురి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ జ్వరాలపై సర్వే

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామం పేరలి రోడ్డు పక్కన ఉంటున్న గిరిజన కుటుంబాలకు సీజనల్ జ్వరాలపై సర్వే నిర్వహించారు. జ్వరాలు ఉన్న వారిని పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.నీళ్లు నిల్వ ఉండకుండా చేసుకోవాలన్నారు.జ్వరాలు వస్తే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాయడు, ఆశా ,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు వాహనాలకు వేలం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మద్యం అక్రమ రవాణా తయారీ విక్రయాలకు ఉపయోగిస్తున్న నిందితుల వాహనాలను బహిరంగ వేలం ద్వారా బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ క్సైజ్ శాఖ సూపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అమ్మకం చేయనున్నారు. బాపట్ల పరిధిలో నేర ప్రమేయం ఉన్నా నాలుగు వాహనాలను ఒంగోలు ప్రొహిభిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బహిరంగ వేలం ద్వారా వాహనాలను అమ్ముటకు నిర్ణయించారు. ఆసక్తి కలిగిన ప్రజలు ప్రభుత్వ నిబంధన ప్రకారం వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

# ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన పిఏసిఎస్ చైర్మన్ రంగబాబు





కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పిఏసిఎస్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన అద్దంకి రంగబాబు, డైరెక్టర్లుగా ఎంవి సుబ్బయ్య, షేక్ పీర్ల బారహి మామ్‌లు ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమను ఎంపిక చేసిన ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లింగారెడ్డిపల్లి పిఏసిఎస్ చైర్మన్‌గా నియమితులైన కమతం వెంకటేశ్వరరెడ్డి ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, మండల టీడీపి అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఐవి నారాయణ, సాయిబాబ దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కె.మారుతీ కుమార్, కె.సురేష్, జి.మల్లిఖార్జున తదితరులు ఉన్నారు.

# అశ్రునయనాలతో హెడ్ కానిస్టేబుల్ అంతిమయాత్ర







పంగులూరు, మేజర్‌న్యూస్: జే పంగులూరు పోలీస్‌స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పర్వతరెడ్డి వెంకటరెడ్డి గుండెపోటుతో చనిపోవడం బాధాకరమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. సోమవారం చిన్నగంజాం మండలం సోపిరాల గ్రామంలోని అయన స్వగృహం నందు పార్థివ దేహాన్ని ఉంచగా చీరాల డి.ఎస్.పి మోయిన్, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున, పంగులూరు ఎస్సై వినోద్‌బాబు, పోలీస్ అధికా రులు సిబ్బంది, సహ ఉద్యోగులు పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం స్థానిక స్మశాన వాటికలో సోమవారం ఉదయం పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, శాఖాపరంగా కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల పరిహారాలు, రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. వెంకటస్వామి పార్థివదేహానికి దగ్గర ఉండి రూరల్ సిఐ డి.మల్లికార్జునరావు, జే.పంగులూరు ఎస్.ఐ బి.వినోద్‌బాబు, చిన్నగంజాం ఎస్.ఐ ఎస్.రమేష్ తదితరులు అంత్యక్రియలు నిర్వహించారు. మృతుని సతీమణి హేమలత, కుమార్తెలు శ్రీలక్ష్మి, పల్లవిలను పరామర్శించారు. మట్టి ఖర్చుల నిమిత్తం పోలీస్‌శాఖ నుండి రూ.1,00,000లను మృతుని సతీమణికి పోలీస్ అధికారులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పి ఎమ్.డి.మోయిన్, అద్దంకి రూరల్‌సిఐ డి.మల్లికార్జునరావు, జే.పంగు లూరు ఎస్.ఐ బి.వినోద్ బాబు, చిన్నగంజాం ఎస్.ఐ ఎస్.రమేష్, ఆర్.ఎస్.ఐ గోపి ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

### – మాజీ ఎమ్మెల్యే కదిరి –



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 13వ తేదీన విశాఖపట్నంలో జరిగే వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. విశాఖపట్నం వైసీపి జిల్లా పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, వైసీపీ ముఖ్య నాయకులతో సోమవారం కదిరి బాబురావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే వైసీపీ ఎస్సీ సెల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టిజే సుధాకర బాబు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ ఎస్సీ సెల్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుండి ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చేలా చూడాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపి జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విష జ్వరాలు ప్రబలకుండా గ్రామాల్లో చర్యలు: తహసీల్దార్



పంగులూరు, మేజర్ న్యూస్: గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్ సింగారావు అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు (ఆర్ఎంపి) లతో సమన్వయ సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మెడికల్ ఆఫీసర్ కె.శివ చెన్నయ్య మాట్లాడుతూ డెంగ్యూ అనుమానిత కేసులను ఉన్నత ప్రభుత్వ వైద్యశాలకు రెఫర్ చేయాలని కోరారు. స్టెరాయిడ్స్ వినియోగించరాదని సూచనలు చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.సుమంత్, మండల తహసిల్దార్ పి.సింగారావులు ఆర్ఎంపిలు చేస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆర్ఎంపీలకు ఏఎన్ఎంలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి కె.సుమంత్, మండల తహసీల్దార్ పి.సింగారావు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్స్ కె.శివచెన్నయ్య, బాలరాజేశ్వరి, అంగన్వాడి సూపర్వైజర్ జయప్రద ఎ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసన సమర్థతకు అసెస్‌మెంట్ పరీక్షలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో విద్యాభ్యాసానికి సంభందించి సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు నూతన విధానంలో అసెస్‌మెంట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఓ ఆర్.కొండారెడ్డి తెలిపారు. సోమవారం సిఎస్ పురం జడ్పిహైస్కూలు, కెజిబివి విద్యాలయాల్లో జరుగుతున్న అసెస్‌మెంట్ పరీక్షలను ఎంఇఓ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల అపార్ గుర్తింపు సంఖ్య, పెన్ నెంబరును ప్రత్యేక బుక్‌లెట్ నందు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం, కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మా, ఉపాధ్యాయులు ఉన్నారు.



## మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు సన్మానించిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్:మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ని సోమవారం టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ ఎంపిటిసి, లాల్ ఫౌండేషన్ చైర్మన్ ఎం ఏ ఆకీబ్ అహ్మద్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, షేక్ షబ్బీర్, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, యువ నాయకులు దోర్నాల అంజిరెడ్డి, తలమల్ల వెంకట్రావు, టెంట్ హౌస్ రాము, షేక్ ఖాసిం, షేక్ అల్లా బకాష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు సొసైటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షుడుగా నియమితులైన ఉలవా గోపిని సోమవారం టిడిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, తానికొండ వెంకట్రావు, కల్లూరి సోమయ్య, గోగినేని రమణయ్య, రామారావు, రత్తయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా షరాబు వివాహ వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: షరాబు సత్యనారాయణ, షరాబు వెంకట సరళ దేవిల కుమారుడు షరాబు వెంకట సాయి కృష్ణదీప్, కృష్ణ నవ్యశ్రీల వివాహ వేడుకలు స్థానిక దర్శిరోడ్‌లోని మంజునాథ కళ్యాణ మండపంలో కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి నాయకులు తానికొండ వెంకట్రావు, తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, షరాబు భాను తదితరులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## 20నుంచి జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ కార్యదర్శి రత్నం పిలుపు

పొదిలి,మేజర్ న్యూస్: ఒంగోలు నగరంలో ఈనెల 20 నుంచి 25 తేదీ వరకు జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పొదిలి సిపిఐ కార్యదర్శి వెంకటరత్నం పిలుపునిచ్చారు. సోమవారం పొదిలికి ప్రజానాట్య మండలి ప్రచార కళాజాత వచ్చిన సందర్భంగా పొదిలి విశ్వనాథపురం, పెద్ద బస్టాండ్,చిన్న బస్టాండ్ సెంటర్లో ప్రచార కళజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రదమంగా రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ముఖ్యంగా 23న జరిగే బహిరంగ సభకు ప్రతి సభ్యుడు కుటుంబ సమేతంగా తరలి వెళ్లాలని కోరారు. కోలాటం, గేయాలు ఎంతో అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాకారులు అనంతలక్ష్మి, డప్పు శ్రీను, లక్ష్మి, సిపిఐ నాయకులు పీవీ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి స్వామిని కలిసిన టిడిపి నాయకులు

కొండెపి, మేజర్‌న్యూస్: కొండెపి పంచాయతీ ఎన్నికలలో ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కూనం నేని వాసంతి శంకర్ సోమవారం తూర్పు నాయు డుపాలెంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలా వీరాం జనేయ స్వామి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వక ంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితో పాటు వార్డు సభ్యులు, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.



## మంత్రి స్వామిని సత్కరించిన జరుగుమల్లి సొసైటీ చైర్మన్ నల్లమోతు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలం కేంద్రమైన జరుగుమల్లి సొసైటీ అధ్యక్షులుగా నియమించబడ్డ నల్లమోతు వెంకటేశ్వర్లు సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి స్వామి, రాష్ట్ర మానిటరింగ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సహకారంతో తనకు జరు గుమల్లి సొసైటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడి నట్లు నల్లమోతు వెంకటేశ్వర్లు తెలిపారు. అధికారికంగా త్వరలో ప్రమాణ స్వీకారం మంత్రి చేతుల మీదుగా కార్య క్రమం చేపడతామని నల్లమోతు వెంకటేశ్వర్లు తెలిపారు.



## మంత్రిని కలిసిన పలువురు సొసైటీ అధ్యక్షులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలోని రాష్ట్ర సాంఘీక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి క్యాంపు కార్యాలయంలో కొండేపి నియోజకవర్గంలోని నూతనంగా నియమింపబడిన పలువురు సహకార పరపతి సంగం అధ్యక్షులు మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామిని కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి డాక్టర్ స్వామిని కలిసినవారిలో జరుగుమల్లి సొసైటీ అధ్యక్షులు నల్లమోతు వెంకటేశ్వరులు, పొన్నలూరు మండలం చిరికూరు సొసైటీ అధ్యక్షులు మాల్యాద్రి, ముప్పాళ్ల సొసైటీ అధ్యక్షులు మన్నెం బ్రహ్మయ్య, మద్రిపూడి మండలం చిమట సొసైటీ అధ్యక్షులు నూకసాని వెంకట్రావు, మద్రి పూడి సొసైటీ అధ్యక్షులు ఎర్రమోతుల శ్రీను, కొండపి సొసైటీ చైర్మన్ రావినూతల రవిబాబు, టంగుటూరు సొసై టీ అధ్యక్షులు మక్కెన హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు నాయిబ్రాహ్మణ సోదరుల దుకాణాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని చెప్పిన మాట ప్రకారం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాయిబ్రాహ్మణ సోదరుల దుకాణాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయటంతో హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తమ పట్ల ఇంతటి ప్రేమను కనపరిచిన కూటమి ప్రభుత్వానికి తాము ఎప్పటికి వెన్నుదన్నుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు తొండమళ్ళ బ్రహ్మయ్య, రావిపాటి నాగరాజు, బోగోలు నారాయణ, పసుపుల శివరాం ప్రసాద్, కాకర్ల రమేశ్వరరావు, రాచర్ల శ్రీనివాసులు, నిట్టూరి వెంకట్రావు, రాచర్ల కాసులు, తొండమళ్ళ శ్రీను, జనార్ధన్, చాకిరిజాముల బ్రహ్మయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో 36వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025 క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవ సభలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ చీరాలలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నిరంతర సాధన చేసి సత్తా చాటిన క్రీడాకారులను అభినందించారు. వివిధ ప్రాంతాల నుండి సుమారుగా 2000 మంది క్రీడాకారుదు పాల్గొనగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, కాలేజీ ప్రిన్సిపాల్ పొగడదండ రవికుమార్, చీరాల వన్టౌన్ సీఐ సుబ్బారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఇంటూరి సౌజన్య

ఉలవపాడు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీ కర్లపాలెం గ్రామానికి చెందిన ఆర్ అండ్ ఆర్ కాలనీ కొత్తగా నిర్మించ నున్న శ్రీరాముల వారి ఆలయానికి వేదుకగా భూమి పూజ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, దామెర హిమవంశీతో కలిసి కందుకూరు నియోజకవర్గ శాసన స భ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌ జన్య,వారి కుమారుడు సందీప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.గ్రామ ప్రజలందరి సహకారంతో దాతల ఆర్థిక సహాయంతో ఆలయ నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సతీమణి ఇంటూరి సౌజన్యకి గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు గద్దగుంట శ్రీనివాసులు, చిత్తారి మల్లికార్జున, మేకల మాల్యాద్రి, షేక్ బాబు, మద్దసాని శ్రీనివాసులు, పోలుగంగు కృష్ణ, అత్తింటి శ్రీనివాసులు, కల్లూరి శైలజ, జొన్నలగడ్డ రమణమ్మ, అల్లం సుమతి, సింగమనేని పద్మ, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# జోరువానలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ జోరు వానలో సాగింది. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద నుండి చీలు రోడ్డు వరకు ర్యాలీ 250 ట్రాక్టర్లతో నిర్వహించారు. ర్యాలీ ప్రార ంభమై పట్టణ పరిధిలోకి వచ్చిన దగ్గర నుండి జోరు మన దంచి కొట్టింది. వానను సైతం లెక్కచేయకుండా ర్యాలీ





కొనసాగించారు.ట్రాక్టర్ పై రైతు వేషధారణలో ఎమ్మెల్యే యాత్రలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విత్తనాల పంపిణీ నుంచి, ఎరువులు సాగునీరు తదితర విషయాలలో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతుందని తెలిపారు.జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి, తెదేపా నాయకులు, నియోజకవర్గ రైతులు, తెదేపా బీజేపీ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## పువ్వాడి గృహప్రవేశంలో ఎమ్మెల్యే ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పువ్వాడి లక్ష్మయ్య టవర్స్‌లో టిడిపి మండల నాయకుడు బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు సతీమణి సుజాత దంపతుల గృహ ప్రవేశ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేడుకకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరై దంపతులకు శుభాకాంక్షలు



తెలిపారు. టవర్ ప్రాంగణం పూలదండలు, అలంకరణలు, విద్యుత్ వెలుగులతో అలరారగా టిడిపి నాయకులు, స్థానిక ప్రముఖులు, బంధుమిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆతిథ్య సత్కారంతో కార్యక్రమం సందడిగా సాగింది. పువ్వాడి వెంకటేశ్వర్లు దంపతులు హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గృహప్రవేశ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, పువ్వాడి వెంకట లక్ష్మమ్మ, పువ్వాడి జయమ్మ, పువ్వాడి రామకృష్ణ దంపతులు,పువ్వాడి రామారావు దంపతులు, సయ్యద్ అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి తదితరులు గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మహిళల కలలకు కూటమి కానుక

పామూరు, మేజర్‌న్యూస్: ఒకే ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల జీవితాల్లో సున్నితమైన మార్పులు తెచ్చింది. అని కనిగిరి నియోజకవర్గం ఐటీడీపీ మహిళా నాయకురాలు మద్దిశెట్టి రమాదేవి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. వైసీపీ నేతలు చేసిన విమర్శలపై ఘాటు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి రమాదేవి మాట్లాడుతూ 3000 రూపాయల పెన్షన్‌ను 4000కి పెంచడం, తల్లికి వందనం పథకం ద్వారా తల్లులకు గౌరవం అందించడం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు భరోసా కల్పించడం, రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల సంస్కరణ పనులు వేగంగా పూర్తి చేయడం ఇవన్నీ టిడిపి కూటమి ప్రభుత్వం సాధించిన గొప్ప విజయాలు అన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం చరిత్రలో నిలిచే ఘన నిర్ణయం అని స్పష్టం చేశారు.ఒక్క ఏడాదిలో సాధించిన విజయాలు ప్రతి మహిళ గర్వించేలా ఉన్నాయని అన్నారు.మహిళల భవిష్యత్తుకు కూటమి కత్తెర అంటారా..? పెన్షన్ పెంచడం మోసమా..? తల్లికి వందనం ఇవ్వడం మోసమా..? రైతులకు సాయం చేయడం మోసమా..? రోడ్లు బాగు చేయడం మోసమా..?" అంటూ ప్రశ్నించారు. మహిళలు మిమ్మల్ని నమ్మరు, మమ్మల్ని నమ్మారు. అందుకే 2024లో గెలిపించారు. 2029లో కూడా అదే తీర్పు వస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తిరగలదిన్నె భూత్ ఇంచార్జి ఆవుల రమణమ్మ, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు జగదాభి రమణమ్మ, తెలుగు మహిళా నాయకులు షేక్ షాహేరా, సయ్యద్ రజియా పాల్గొన్నారు.

# 'పి4'పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**15 నాటికి బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తి చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆగస్టు 15 నాటికి జిల్లాలో బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎంపిడిఓలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌లు, డిఎల్డివోలు, డిఎల్పిఓలు, ఈఓఆర్డీలు, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి -4 కార్యక్రమం పురోగతి, హౌసింగ్ పురోగతి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, ఉపాధి హామీ పథకం పనుల పురోగతి తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15నాటికి జిల్లాలో గుర్తించబడిన బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలని అందుకనుగుణంగా ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫారం పాండ్స్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పూర్తీ చేసేలా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, ఎపిఓల, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆదేశాలతో పేద కుటుంబానికి ఆర్థిక భరోసా

**యలమంద, ప్రశాంతి దంపతులకు రూ 1.50 లక్షల చెక్కును అందజేసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా**

**దర్శి పర్యటనలో సీఎం చంద్రబాబును కలిసిన పేద కుటుంబం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇటీవల దర్శి మండలం, తూర్పువీరాయపాలెం గ్రామంలో పర్యటించిన సంద ర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సోమవారం సాయంత్రం ఒంగోలు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, గల్లెపోగు యలమంద, ప్రశాంతి దంపతులకు ఒక లక్షా 50వేల రూపాయల చెక్కును అందచేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభోత్సం సందర్భంగా ఈ నెల 2వ తేదీన రాష్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి మండలం, తూర్పువీరాయపాలెం గ్రామంలో పర్యటించిన నేపథ్యంలో దర్శి పట్టణానికి చెందిన గల్లెపోగు యలమంద, ప్రశాంతి దంపతులు పోలియో కలిగిన 5 సంవత్సరాల తన కుమారుడుతో కలసి ముఖ్యమంత్రిని కలసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని అలాగే తన కుమారునికి సదరం సర్టిఫికేట్ ఇప్పించాలని అర్జీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, గల్లెపోగు యలమంద, ప్రశాంతి దంపతులకు ఒక లక్షా 50 వేల రూపాయల చెక్కును అందచేశారు. అలాగే త్వరలో సదరం సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, ఆ దంపతులకు తెలపడం జరిగింది.

# రెండో వైస్‌చైర్మన్ రామసుబ్బులు రాజీనామాను ఆమోదించిన కౌన్సిలర్లు

**అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం**

**హాజరైన ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య**

**గైహాజరైన వైసీపీ కౌన్సిలర్లు**



చీరాల, మేజర్‌న్యూస్: మునిసిపల్ కౌన్సిల్ హాలులో సోమవారం జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశం చైర్మన్ మించాల సాంబశివరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంకు మాజీ అఫీషియో మెంబెర్‌గా ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా 20వ వార్డు వైసీపీ కౌన్సిలర్, రెండవ వైస్ చైర్మన్ శిఖాకొల్లి రామసుబ్బులు గతంలో చైర్మన్ జంజనంపై జరిగిన అవిశ్వాసంలో రాజీనామా చేశారు. అయితే ఆమె అప్పటి కౌన్సిల్ సమావేశంలో టిడిపికు మద్దతు తెలిపుతూ తన వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసింది. అయితే కొన్ని అనివార్య కార ణాలతో ఆమె చేసిన రాజీనామా ఆమోదం జరగలేదు. కాగా తాజాగా సోమవారం జరిగిన కౌన్సిలర్ల అత్యవసర సమావేశంలో ఆమె రాజీనామాను కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ఆమె తన వైస్ చైర్మన్ పదవిని కోల్పోయింది. అయితే ఆమె స్థానంలో రెండవ వైస్ చైర్మన్ ఎన్నిక త్వరలో జరుగనుంది. ఇది ఇలా ఉండగా అత్యవసర కౌన్సిల్ సమావేశానికి వైసిపికు చెందిన కౌన్సిలర్లు హాజరు కాలేదు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, మేనేజర్ శ్రీనివాసన్, సీనియర్ అసిస్టెంట్ సుచేంద్ర, పలువురు హాజరైయ్యారు.

# మంత్రి స్వామికి ధన్యవాదాలు తెలిపిన నాయకులు



టంగుటూరు మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టంగుటూరు గ్రామానికి చెందిన మక్కెన హరిబాబు టంగుటూరు సొసైటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందున రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామిని మర్యాదపూర్వకంగా కలుసుకొని ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మక్కెన హరిబాబుని అభినందిస్తూ భవిషత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. టంగుటూరు సహకార పరపతి సంగం అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎం.పి.పి చదలువాడ చంద్రశేఖర్, నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, కోటపాటి వెంకటేశ్వర్లు, రామా గోపి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్ర - పువ్వాడి రామకృష్ణ ఆత్మీయ క్షణాలు

**పువ్వాడి లక్ష్మయ్య టవర్స్‌లో స్నేహపూర్వక ముచ్చట**

**టిడిపి పటిష్ట స్థంభమైన పువ్వాడి కుటుంబ వారసుడు రామకృష్ణకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు**



పామూరు, మేజర్‌న్యూస్:పట్టణంలోని పువ్వాడి లక్ష్మయ్య టవర్స్‌లో సోమవారం హృద్యమైన దృశ్యం చోటుచేసుకుంది. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు స్వర్గీయ పువ్వాడి రాధాకృష్ణ కుమారుడు టిడిపి యువ నాయకుడు పువ్వాడి రామకృష్ణతో ఆత్మీయంగా కాసేపు ముచ్చటించారు. రామకృష్ణ తన మొబైల్ ఫోన్లో ఏదో చూపిస్తుండగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సంతోషంగా పరిశీలించారు. స్నేహపూర్వక వాతావరణంలో సాగిన ఈక్షణం అక్కడున్న వారందరికీ ఆనందం కలిగించింది. రామకృష్ణ తండ్రి రాధాకృష్ణ మండల అధ్యక్షుడిగా ఉన్న కాలంలో టిడిపిని కంచి కోటలా నిలబెట్టి ప్రతి కార్యకర్త హృదయంలో శాశ్వత గుర్తింపుగా నిలిచారు. తల్లి పువ్వాడి తిరుపతమ్మ ఎంపీపీగా పనిచేసి ప్రజల మనసులు గెలుచుకున్నారు. అలాంటి గౌరవనీయ కుటుంబ వారసుడైన రామకృష్ణకు ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేయడం పామూరులోని టిడిపి శ్రేణులకే కాదు పట్టణ ప్రజలందరికీ సంతోషకారణమైంది.

# చేనేతలకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే మాలకొండయ్య





వేటపాలెం,మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయితీ నూనె మిల్లు సెంటర్ నందు సోమవారం థాంక్యూ సీఎం సార్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చేనేత రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ, చేనేతల ఆదాయాన్ని రెట్టింపు చేయాలని సంకల్పంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, చీరాల నియోజకవర్గం నందు చేనేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలి

**'మీకోసం'లో జేసి గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం**



ఒంగోలు,మేజర్‌న్యూస్: పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కారవేదిక' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్ రెడ్డి, జాన్సన్, కుమార్‌లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదని, అలాగే సంబంధిత శాఖలకు వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా నిర్ణీత గడువులోపు అర్జీలకు పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## ముప్పాళ్ళపాడు సొసైటీ చైర్మన్‌గా కుందురు నారాయణరెడ్డి



హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: నూతనంగా ముప్పాళ్ల పాడు పిఎసిఎస్ సొసైటీ చైర్మన్‌గా కుందూరు నారాయణరెడ్డి గారు ఎన్నికైన సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన సొసైటి సింగిల్ విండో అధ్యక్షులు కుందూరు నారాయణరెడ్డి డైరెక్టర్ వేశపోగు రాజేష్, మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, ప్రధానకార్యదర్శి మురారినర్సయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం కృష్ణారెడ్డి, కోటపాటి రమేష్ రెడ్డి, కూడలి రోశయ్య, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి,గంగిరెడ్డిరమేష్‌రెడ్డి, కత్తి తిరుపాలు మండలనాయకులు పాల్గొన్నారు.

## పి4, బంగారు కుటుంబంపై అవగాహన కలిగి ఉండాలి

– మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి –



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4పై, బంగారు కుటుంబం కార్యక్రమం గురించి సచివాలయ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం కనిగిరి పురపాలకసంఘం కార్యాలయంలో మునిసిపల్, సచివాలయ సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పి4 నూతన మార్గదర్శుల రిజిస్టేషన్ ప్రక్రియ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. బంగారు కుటుంబాలను గుర్తించి వారికి లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని, అనర్హులను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. పట్టణ ప్రజలందరూ బంగారు కుటుంబంలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, ఆర్ఐ ప్రదీప్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల కలెక్టరెట్ సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ చిట్టిమల్ల సంగీతరావు వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ వెంకట మురళికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీ ఏర్పడి సుమారుగా 24 సంవత్సరాలు కావస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. త్రాగునీరు, విద్యుత్, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు లేక ప్రజల తీవ్రంగా అయిపోయిన పడుతున్నారని వారి ఆరోపించారు. అధికారులు వెంటనే దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు.





# ప్రతి ఒక్కరిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి పెరగాలి

**-జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**
**-నగరంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ, తిరంగా ప్రతిజ్ఞ**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఒంగోలులో సోమవారం నిర్వహించిన హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ నెల్లూరు బస్టాండ్, రిమ్స్ మీదుగా మినీ స్టేడియం వరకు సాగింది. అనంతరం అక్కడ తిరంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 3వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా ర్యాలీల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీల్లో పాల్గొనాలని ఆమె కోరారు. ఈ ర్యాలీలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరకుమార్, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, డిటిసి సుశీల, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, డిఎస్‌డిఓ రాజేశ్వరి, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 23న ఒంగోలుకు తరలిరండి: ప్రజానాట్యమండలి కళాజాత

దర్శి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలో ఒంగోలులో జరుగుతున్నాయని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాజాత జిల్లా వ్యాప్తంగా కలల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ దర్శికి వచ్చింది. ఈ సందర్భంగా కరుణానిధి మాట్లాడుతూ 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఒంగోలులో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి టి.రాజా, కె.నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, గుజ్జుల ఈశ్వరయ్య పాల్గొంటున్నారని 26 జిల్లాల నుండి ఎర్రజెండా యోధులు మన జిల్లాకు వస్తున్నారని ఆయన వివరించారు. ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రజాకళా ఉత్సవాలు జరుగు



తున్నాయని తెలిపారు.

ఈ నెల 23వ తేదీన శ్రమజీవుల శంఖారావం పేరుతో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని ఈ మహాసభకు దర్శి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ నూతన కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకళాజాత కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, ఏపీ ప్రజానాట్య మండలి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ, డప్పు శ్రీను, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.సాయికుమార్, శివ, అనిల్, కళాబృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రను కలసిన సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మండల సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకట రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఈనెల 16వ తేది తమ మేనకోడలు వివాహానికి రావాలని పెండ్లిపత్రికను అందజేసి తప్పనిసరిగా వివాహ వేడుకలకు వచ్చి పెండ్లి కుమార్తెను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఉగ్రను వెంకటరెడ్డి కోరారు.

## లంబాడిడొంక పనులకు శ్రీకారం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని మక్కిన వారి పాలెం గ్రామంలో లంబాడి డొంకలో రహదారి లేక రైతులు పొలం వెళ్లేందుకు ఎన్నో ఏళ్లగా ఇబ్బందులు పడుతున్నారు సోమవారం స్థానిక టిడిపి నాయకులు పనులకు కొబ్బరికాయ కొట్టి, శ్రీకారం చుట్టారు 25 లక్షల నిధులతో పనులు చేపట్టినట్లు నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మెడికల్ శ్రీను మక్కెన  అంజయ్య దండా పున్నయ్య గరిమిడి మల్లికార్జున రావు గొట్టిపాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

– జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

– జిల్లా పోలీసు 'మీకోసం'కు 52 ఫిర్యాదులు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన విచారించి, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారానే న్యాయం అందించగలమని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన  పిర్యాదుదారులతో ఎస్పీ, పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా పోలీస్ స్టేషన్‌ల సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో సత్వర చర్యలు తీసుకోవాలని, అలాగే పిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దబొమ్మలాపురం, తూర్పుపల్లెలో నీటి కోసం విలవిల




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మలాపురం తూర్పుపల్లెలోతాగునీటి సమస్యతో తల్లడిల్లుతున్న ప్రజలు. గత వారం నుండి ఉన్న రెండు బోర్లు చెడిపోవడంతో త్రాగునీటి కష్టాలు పడుతున్నామని ప్రజలు తెలిపారు. ఉన్న రెండు బోర్లు మరమ్మత్తులు చేసి అందించాలని ప్రజలు కోరుతున్నారు ఊరు పల్లె దారిలో చెంచు గిరిజనులు కూడా త్రాగునీటి కష్టాలు పడుతున్నారు. ఇలాగైతే గ్రామాల్లో బతకడం ఎలా అని ప్రజలు వాపోతున్నారు. వ్యవసాయ బోర్లు, పక్క గ్రామాలకు పరుగులు పెట్టాల్సిన దుస్థితి నెలకొందని, అధికారులు స్పందించి నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీంతో గ్రామాల ప్రజలు తాగునీటి కోసం పడరాని కష్టాలు పడుతున్నారు. గత 10రోజులుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం వ్యవసాయ బోరుబావుల వద్దకు, పరుగులు తీయాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తాగునీటి ఎద్దడికి తోడు ఎండలు మండుతుండటంతో పశువులకు తాగేందుకు నీటికి పడరాని పాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు తెలిపినా ఫలితం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా చెడిపోయిన మోటార్లు బాగు చేసి త్రాగునీరు అందించాలని తూర్పుపల్లి గ్రామస్తులు, చెంచు గిరిజనులు, అధికారులు కోరుతున్నారు.



## నేడు నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఆగస్టు 12 పురస్కరించుకొని టంగుటూరు మండలం ఆరోగ్య కేంద్రం వారు రాష్ట్ర సెంట్రల్ టీం వారు పాఠశాలను పర్యవేక్షించారు విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు వీలుగా ప్రతి ఒక్కరూ ఆల్బెండోజోల్ 400 మిల్లీ గ్రామం టాబ్లెట్‌తో నిర్మూలించవచ్చని రాష్ట్ర స్థాయిలో ఆగస్టు 12 ప్రతి ఒక్కరు జాతీయ నులిపురుగుల నిర్మూలనలో పాల్గొనాలని సెంట్రల్ టీం డాక్టర్ రవీంద్ర, జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ నాగార్జున కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌వి సుధారాణి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పోషకాహారం లోపం రక్త హీనత మొదలు వాటిని అరికట్టొచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండలం ఆరోగ్య కేంద్రం సిహెచ్‌ఓ మాతయ్య, తూర్పునాయుడుపాలెం సిహెచ్‌ఓ రజిత, ఆరోగ్యశాఖ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పి.సురేష్, విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భూసేకరణ పరిహారంపై పుస్తకం రచించిన బొమ్మనబోయిన వెంగయ్య

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం న్యాయవిభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ యం.శ్రీరాములు పర్యవేక్షణలో రచించిన భూసేకరణ యజమానులకు నష్టపరిహారం చెల్లించడం పుస్తకాన్ని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇంచార్జి ఉపకులపతి ఆచార్య బి.అనిత, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఇ.రమేష్ బాబు, యూనివర్సిటీ ఉన్నతాధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పరిపాలన భవనంలో పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉన్నతాధికారులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు భారతదేశ రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యంత ముఖ్యమైన రెవెన్యూ వ్యవస్థలో భూసేకరణ నష్టపరిహారం చెల్లింపు అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని న్యాయవిభాగం అధిపతి పర్యవేక్షణలో పుస్తకాన్ని రచించడం అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బి.అనిత, రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీరాములు, ఆచార్య శ్రీనివాసన్, ఆచార్య భాస్కరరెడ్డి, డాక్టర్ తిమ్మయ్య, డాక్టర్ శివశంకరరెడ్డి, పుస్తక రచయిత డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు లాంఛనాలతో హెడ్ కానిస్టేబుల్ అంత్యక్రియలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ సంతాపం తెలియజేశారు. బాపట్ల జిల్లా జే.పంగులూరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పర్వతరెడ్డి వెంకటస్వామి (52) గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా పోలీస్ లాంఛనాలతో హెడ్ కానిస్టేబుల్ పర్వతరెడ్డి వెంకటస్వామి అంత్యక్రియలు చిన్నగంజాం మండలం సోపిరాల గ్రామంలోని నిర్వహించారు. చీరాల డి.ఎస్.పి మోయిన్, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది, సహ ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, శాఖాపరంగా కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల పరిహారాలు, రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం పోలీస్ శాఖ నుండి రూ.1లక్ష నగదును మృతుని సతీమణికి పోలీస్ అధికారులు అందజేశారు.

## క్రికెట్ పోటీల్లో సత్తా చాటిన అమరావతి రాయల్స్



బాపట్ల, మేజర్‌న్యూస్: మొదటి మ్యాచ్లోనే విజయం సాధించి మంచి దూకుడు మీదున్న అమరావతి రాయల్స్ రెండవ మ్యాచ్ లోనూ అద్భుతమైన విజయాన్ని అందుకుంది. సోమవారం వైజాగ్ క్రికెట్ స్టేడియంలో మధ్యాహ్నం అమరావతి రాయల్స్, తుంగభద్ర వారియర్స్ మధ్య ప్రారంభమైన మ్యాచ్లో టాస్ గెలిచిన అమరావతి రాయల్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా మొదట బ్యాటింగ్ చేసిన తుంగభద్ర వారియర్స్ ఆరు వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. అమరావతి రాయల్స్ బౌలర్లలో మల్లికార్జున్, కార్తీక్‌లు చెరో రెండు వికెట్లు తీయగా,అయ్యప్ప,వినయ్ కుమారలు తలొక వికెట్లు తీశారు. 189 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన హనుమ విహారి టీం ఆదిలో కొంచం తడబడి వెంట వెంటనే మూడు వికెట్లు కోల్పోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న అమరావతి రాయల్స్ టీంను రాహుల్ (61), సందీప్(33)లు ఆదుకొనే ప్రయత్నం చేశారు. చివరిలో బ్యాటింగ్ దిగిన పాండురంగరాజు (42), ప్రసాద్(39)లు మెరుపులు మెరిపించి నాటౌట్‌గా నిలిచి జట్టును విజయ తీరానికి చేర్చారు. దీంతో అమరావతి రాయల్స్ పాయింట్స్ టేబుల్‌లో రెండవ స్థానానికి ఎగబాకింది. వరుసగా విజయాలు సాధించుకుంటూ వస్తున్న అమరావతి రాయల్స్ క్రికెట్ టీంను టీమ్ ఓనర్ అన్నం సతీష్ ప్రభాకర్‌తో పాటు పలువురు అభినందించారు.

## నల్లమల ఘాట్‌రోడ్డులో రెండు ఆర్టీసీ బస్సులు ఢీ




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఎదురెదురుగా ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సులు ఢీ కొన్నాయి. ఆత్మకూరు డిపోకు చెందిన డ్రైవర్ ఎస్.వలికి స్టీరింగ్ ఒత్తుకోవడంతో ప్రథమ చికిత్స అందించి డ్రైవర్ కర్నూల్ వైద్యశాలకు తరలించారు. నూజివీడు డ్రైవర్ ప్రవీణ్‌కు కుడి కాలుకు బలమైన గాయాలు అయినవి. నూజివీడు బస్సులో ఉన్న ఐదు మందికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన తుమ్మలబైలు -చిన్నారుట్ల మధ్య శ్రీశైలం ఘాట్ రోడ్డులో సోమవారం జరిగింది.

**నల్లమల ఘాట్ రోడ్డులో ప్రమాదం**

3 గంటలు నిలిచిన రాకపోకలు.సంఘటన తుమ్మలబైలు – చిన్నారుట్ల మధ్య శ్రీశైలం ఘాట్ రోడ్డులో సోమవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఆత్మకూరు బెంగుళూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం వెళ్తుండగా చిన్నారుట్ల సమీపంలో శ్రీశైలం నుంచి దోర్నాల వైపు ప్రయాణిస్తున్న నూజివీడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు ఢీకొని రోడ్డుకు అడ్డంగా తిరిగాయి. దీంతో వాహనాల రాకపోకలు మూడు గంటల పాటు స్తంభించాయి. 108 అంబులెన్స్ వాహనంలో క్షతగాత్రులను దోర్నాల వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎస్సై వి.మహేష్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుపై అడ్డంగా ఉన్న వాహనాలను పక్కకు తొలగించడంతో వాహనాల రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి ఎరిక్షన్‌బాబుకు వినతి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఏపీఎస్ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో బస్టాండ్‌ని త్వరగతిన నిర్మించాలని వినతి పత్రాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకి వివిధ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో దోర్నాల మాజీ ఎంపిపి ప్రభాకర్, యక్కంటి మల్లారెడ్డి, తంగిరాల రామిరెడ్డి, యక్కంటి వీరనారాయణరెడ్డి, చిట్యాల కాశిరెడ్డి, ఆచారి, చాప వెంకటేశ్వరరెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్పీ దామోదర్‌ను కలిసిన ఉదయ్‌శంకర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్‌ను ఒంగోలు ఎస్‌పి ఆఫీస్‌లో కలిసి గత కొన్ని రోజులుగా గిద్దలూరు అసెంబ్లీ పరిధిలో కొంతమంది సోషల్ మీడియా వేదికగా ఎన్డీఏ కూటమి మీద అసత్య ప్రచారాలు చేస్తూ ఎన్డీఏ కూటమి ప్రతిష్టను అప్రతిష్టపాలు చేస్తున్నారని అటువంటి వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్‌పి దామోదర్ చట్టపరంగా అటువంటి వారి మీద చర్యలు తీసుకోవాలని పోలీసు డిపార్ట్మెంట్‌కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని అసత్య ఆరోపణలు ఎవరు కూడా చేయడం తగదని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెపిఎస్ఆర్‌టీసి బెంగళూర్ లైజనింగ్ ఆఫీసర్ ప్రశాంత్, బిజెపి నాయకులు ధనిశెట్టి రాము పాల్గొన్నారు.



## 'మీకోసం'కు మూడు అర్జీలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం చేపట్టిన మీకోసం కార్యక్రమానికి మూడు అర్జీలు దాఖలైనట్లు సంతనూతలపాడు మండల తహసీల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి తెలిపారు. ఒకటి పట్టాదారు పాస్ పుస్తకానికి, మరొక రెండు అర్జీలు సర్వే కొలతలకు ఈ మేరకు ప్రజల నుండి వచ్చినట్లు తహసీల్దార్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శారద, హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెన్న రాయుడు, మండల వెలుగు ఏపిఎం టి.బాబురావు, ఎంఈఓ. డి.వెంకా రెడ్డి, మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, ఐసిడి ఎస్ మండల సూపర్వైజర్లు సావిత్రి, పార్వతీ బాయ్, ఆర్డబ్ల్యూఎస్ ప్రతినిధి ఎం.సుబ్బారావు, వ్యవసాయ శాఖ ప్రతినిధి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## భట్టిప్రోలులో భారీగా చేనేత సంఘీయుల ర్యాలీ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో భట్టిప్రోలు – అద్దేపల్లి పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో చేనేత కళా కారులు భారీ ర్యాలీని సోమవారం నిర్వహించారు.చేనేత లకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ భట్టిప్రోలు రథం సెంటర్ లో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేయటం జరిగింది. కార్యక్రమంలో భట్టిప్రోలు-అద్దేపల్లి పద్మశాలీయ బహూత్తమ సంఘం, పద్మశాలి సంఘీయులు పాల్గొన్నారు.









తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని ఇటీవల ఎన్నికైన కొండపి నియోజకవర్గంలోని పలువురు సొసైటీ చైర్మన్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జరుగుమల్లి సొసైటీ చైర్మన్ నల్లమోతు వెంకటేశ్వర్లు, పొన్నలూరు మండలం చెరుకూరు సొసైటీ చైర్మన్ మాల్యాద్రి, ముప్పాళ్ళ సొసైటీ చైర్మన్ మన్నెం రమణయ్య, మర్రిపూడి మండలం చిమట సొసైటీ చైర్మన్ మలసాని కోటేశ్వరరావు, మర్రిపూడి సొసైటీ చైర్మన్ యర్రమోతుల శ్రీను, కొండపి సొసైటీ చైర్మన్ రావిళ్ల రఘునాథబాబు, టంగుటూరు సొసైటీ చైర్మన్ మక్కెన హరిబాబు తదితరులు మంత్రి స్వామిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.




## శ్రీశైలంలో అతిథిగృహం నిర్మాణానికి శంకుస్థాపన

### ఆలయ మర్యాదలతో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులకు స్వాగతం

### శంకుస్థాపన శాస్త్రోక్తంగా నిర్వహించిన వేదపండితులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలంలో సోమవారం ఉదయం ఆలయ అర్చకులు, అధికారులు శిద్దా రాఘవరావు దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి, అమ్మవారి విశేష దర్శనం అనంతరం శ్రీశైల దేవస్థానం అనుమతితో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు నిర్మించ నున్న అతిథిగృహం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయ ఆగమపండితులు పర్యవేక్షణలో చీమకుర్తికి చెందిన ప్రముఖ వేద పండితులు నేలబోట్ల రామకృష్ణశాస్త్రి వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ మావులేటి శివరామ్, సంకా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ పర్యవేక్షణ అధికారులు శిద్దా రాఘవరావు దంపతులకు స్వామి వారి అమ్మవారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రాలు, చిత్రపటంతో పాటుగా వేద ఆశీస్సులు అందజేశారు.

# విద్యార్థుల ప్రగతికి రైజ్ కళాశాల బాటలు

### ఉన్నతమైన విద్య, మెరుగైన వసతికి తొలి ప్రాధాన్యత - క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

### రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్ సెక్రటరీ శిద్దా హనుమంతరావు

### రైజ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల క్లాసులు ప్రారంభం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రైజ్ కృష్ణసాయి గ్రూప్‌లో మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం ఇంజనీరింగ్ విద్యా ఫలాలను పూర్తిగా ఆస్వాదించడానికి విద్యార్థులు మొదటి నుండే ప్రణాళికాయుతంగా సన్నద్ధం కావాలని రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సెక్రటరీ శిద్దా హనుమంతరావు హితవు పలికారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల క్లాసులు ప్రారంభ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శిద్దా హనుమంతరావు పూజా కార్యక్రమాలను నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు మార్గదర్శకాన్నిచ్చే హెూదా, సరైన పాత్ర పోషణ ఉన్నప్పుడే అర్థవంతమవుతుంది కాబట్టి, విద్యార్థులు తమ వ్యవహారాలలో హుందాతనానికి ప్రాధాన్యతనివ్వాలని గ్రూప్ ట్రెజరర్ శిద్దా భరత్ తెలిపారు. వసతుల కల్పనలో ముందున్న రైజ్ కృష్ణసాయి గ్రూప్, తల్లిదండ్రులు, విద్యార్థుల



ప్రాధాన్యతలను గౌరవిస్తుందని గ్రూప్ కార్యనిర్వాహక చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నార్ ప్రకటించారు. అన్ని ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థుల ప్రగతి కోసం కృషి చేస్తున్న రైజ్ కృష్ణసాయి క్యాంపస్‌లో విద్యార్థులు పోటీలో మేటిగా నిలవాలని, గొప్ప ప్లేస్ మెంట్స్ సాధించాలని గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ ఏ.వి.భాస్కరరావు దిశానిర్దేశం చేశారు. విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రైజ్ 'రాగ' విభాగం సేవలను అందుకోవాలని మేనేజ్ మెంట్ సభ్యురాలు శిద్దా ప్రవల్లిక (రాగచీఫ్ అడ్వైజర్) సూచించారు. ఇంజనీరింగ్ విద్యలో విజయం సాధించడానికి అవసరమైన సూచనలను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.సుబ్రహ్మణ్యం విద్యార్థులకు వివరించారు, రైజ్ ఆడిటోరియంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, డిపార్ట్‌మెంట్ వీడియోలు విద్యార్థుల తల్లి తండ్రులను అలరించాయి. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# 18వ రోజు శ్రీ కంచి కామాక్షమ్మ శ్రావణమాస పూజలు





భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రావణమాసం 18వ రోజు సోమవారం పడమట బాబు-రమా కుమారి దంపతుల గృహ ములో శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహ కురాలు బూర్లె అరుణ కుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మ వారి అర్చన పారాయణ, సత్సంగము నిర్వహిఒచారు.ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడు తూ కంచి దేవాలయంలో శ్రీ చక్రానికి పూజలు జరుగుతుంటాయన్నారు. అమ్మవారిని ఆలయం విడిచి వెళ్ళవద్దని శంకరాచార్యులు వారు అభ్యర్థిం చగా. ఉత్సవ కామాక్షి,ఆలయంలో ఉన్న ఆయన అనుమతి తీసుకొని ఉత్సవాల్లో బయటకు వస్తుందని అంటారు. ఈ కోవెల ప్రాంగణం మంచి వాతావరణ ంలో నెల కొని ఉత్సవమూర్తి ఉన్నదని అరుణ కుమా రి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాటూరు స్వరూప, గృహ లక్ష్మి, మద్దుల నలిని,ఎండురి సూర్యప్రభ, దర్శి శశికళ, బొమ్మిశెట్టి వాణి,బూర్లె హేమ పద్మ, పడమట రమ్య, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ ర్యాలీ

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని బాపట్ల సరస్వతి మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ నులిపురుగులు పిల్లల్లో రక్తహీనతకు శారీరక మానసిక ఎదుగుదలకు ఆటంకంగా మారుతాయి అని నులి పురుగులు కడుపులో చేరి నొప్పి మంట వికారం కలుగచేస్తాయని పిల్లల్లో పిల్లల్లో వ్యాధిలో శక్తి తగ్గుతుందని ఏడాది నుంచి 19 సంవత్సరాల పిల్లలో నులిపురుగులు సమస్య ఎక్కువగా ఉంటుందని. కాబట్టి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రం మింగించాలని నేడు జిల్లాలోని అంగన్వాడి, ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల, కళాశాల నందు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా మింగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే పి ఓ డాక్టర్ లలిత రాజేశ్వరి, డీపీఎంవో డాక్టర్ మనోజ్ యూపీహెచ్సీ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశాలు, సరస్వతి మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

చీరాల రూరల్, మేజర్న్యూస్: మండల పరిధిలోని చీరాల బాపనమ్మ కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం 28వ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. సంఘం సీనియర్ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానన్నారు. రావలసిన ఎరియర్స్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిలో తీసుకువెళ్లి న్యాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబ శివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, సభాధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి, కోశాధికారి గుత్తి శివకుమార్, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: సమాజంలో వ్యవస్థలకు సంబంధించిన సమాచారం తెలుసుకునేందుకు సమాచారహక్కు చట్టం 2005 మీద రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ అదేశాలమేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని పలువురు అధికారులు సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో సమాచారహక్కు చట్టంపై ప్రజాప్ర తినిధులు, మండల స్థాయి అధికారులు, సచివా లయ సిబ్బందికి అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ సమాజంలో వివిధ విభాగాలకు సంబంధించిన పూర్తిసమాచారం తెలుసుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాల పనితీరు తెలుసుకునేందుకు వివిదశాఖలకు చెందిన సమగ్ర సమాచారాన్ని తెలుసుకునేలా సమాచారహక్కు చట్టం ఉపయోగం గురించి గ్రామస్థాయిలో ప్రజలను చైతన్యపరచేలా ప్రజా ప్రతినిధులు అధికారులు సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించాలని అదేవిధంగా సమా చార హక్కు చట్టం దరఖాస్తు చేసుకునే విధా నాన్ని ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పి ంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యల్.బ్రహ్మ య్య, తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, ఎంఇఓ కొండారెడ్డి, ఎఏ యం యం.లక్ష్మీనారా యణ, డిప్యూటీ ఎంపిడిఒ రమణయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ




బాపట్ల టౌన్, మేజర్న్యూస్: విస్తరణ శిక్షణా కేంద్రం బాపట్ల నందు మూడు రోజులు పాటు జరగనున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు స్థానికీకరణ ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల మాస్టర్ శిక్షకులకు శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణను ఉద్దేశించి విస్తరణ శిక్షణా కార్యాలయ ప్రిన్సిపాల్ డి. వెంకట్రావు మాట్లాడుతూ ఆర్థిక - అభివృద్ధి సామాజిక న్యాయము సాధించడానికి ప్రణాళికల తయారీ, అమలును ఈ స్థానిక ప్రభుత్వాలకు అప్పగిస్తూ రాజ్యాంగ బద్ధతను కల్పించబడింది, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుం డాలని, పంచాయతీ పురోభివృద్ధి సూచిక 2.0లో వచ్చిన మార్పులను, పిఎఐ లాగిన్ వినియోగించి ఆయా గ్రామ పం చాయతీలు సాధించిన స్కోర్ల ను పరిశీలించి తక్కువ స్కోర్ సాధించుటకు గల కారణాలను గుర్తించి వెనుకబడిన సూచికలను మేరుగుపడు టకు ప్రజా భాగస్వామ్యముతో అం దుబాటులో ఉన్న ఆర్థిక, సామాజిక మానవ వనరులతో పారదర్శకంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకునే విధ ముగా, అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా శిక్షణలు ఉండాలని, ఈ శిక్షణ అనంతరం పంచాయతీ పురోభివృద్ధి సూచికలలో స్పష్టమైన మార్పుతో కూడిన పురోభివృద్ధి తీసుకురావాలని సూచిం చారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ లలిత, ఎన్.ఐ. ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ డా.దాసరి ఏడుకొ ండలు, కన్సల్టెంట్లు కే.నాగరాజు, ఎ.ప్రసాద్, ఎస్.శ్రీనివాస రావు రిసోర్స్ పర్సన్లుగా పాల్గొన్నారు.



## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

చిన్నగంజాం, మేజర్న్యూస్: దివ్యాంగులు తమలోని దివ్యశక్తిని మేల్కొలిపి.. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని సంకల్పంతో కృషి చేస్తే.. వైకల్యం చిన్నబోయి ఫలితం దానంతట అదే వస్తుందని మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు అన్నారు. సోమవారం మండలంలోని వెలుగు కార్యాలయం నందు సమాఖ్య అధ్యక్షరాలు విశ్రాంతమ్మ అధ్యక్షతన ఎపిఎమ్ సుబ్బారావు పర్యవేక్షణలో మండల దివ్యాంగుల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు హాజరై దివ్యాంగులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. అలాగే ఏ మండలంలో జరగని విధంగా చిన్నగంజాం మండలంలో దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపుతున్న ఎపిఎమ్ సుబ్బారావుకు అభినందించారు. అనంతరం 20మందికి వినికిడి యంత్రా లను తహశీల్దార్ ప్రభాకరరావు, ఏపిఏమ్ సుబ్బారావు, దివ్యాంగ సమాఖ్య సభ్యుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో వేణు, హనుమంతరావు, సురేషు, చిట్టిబాబు, శారదమ్మ, మాధవి, సీసీలం పాల్గొన్నారు.

## రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలి

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండలంలోని కె.అగ్రహారం ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని విద్యార్థులకు విద్యాభ్యాసం కలిగేలా చూడాలని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పి.చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి ఒకప్రకటనలో మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీ కావడంతో పాఠశాల ప్రారంభం నుండి ఉపాధ్యాయులు లేక పాఠశాలకు ఇతర పాఠశాలల నుండి రోజుకొక ఉపాధ్యాయుడు వస్తున్నట్లు కొన్నిరోజులు సీఆర్పీలను పాఠ శాలకు పంపి విద్యాబోధన చేస్తున్నారని రెగ్యు లర్ ఉపాధ్యాయులు లేక వచ్చినవారు కూడా సమయానికి రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు స్థానిక మండల విద్యాశాఖ అధికారులకు తెలిపినా ఉపాధ్యాయులను నియమించలేదని ఉన్నతాధికారులు వెంటనే పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యాపరంగా భవిష్యత్తు కల్పించాలని పియంసి చైర్మన్ చిరంజీవి కోరారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న సద్దాంకు ఆర్థిక సాయం

పామూరు, మేజర్న్యూస్: పట్టణంలోని కరెంట్ ఆఫీస్ కాలనీలో నివాసం ఉంటున్న షేక్ సద్దాం తీవ్రమైన అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. పెరాలసిస్తో పాటు కిడ్నీ సమస్యలు కూడా తలెత్తడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితిని గమనించిన మాజీ వాలంటీర్ ఫాతిమా, వైఎస్సార్సీపీ యువనేత, మాజీ జేసిఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్బాషా సతీమణి షేక్ రేష్మ దంపతులకు సమాచారం ఇచ్చారు. సద్దాం వైద్య ఖర్చుల కోసం రూ.10 వేలు సాయం అందజేశారు. సోమవారం సద్దాం నివాసానికి వెళ్లి నగదు చేర్చారు. బాధితుడు సద్దాం దంపతులు చేసిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.



## దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

చీరాల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కారంచేడు గ్రామంలో నివాసముంటున్న దివ్యాంగురాలు పొదిలి దేవిక పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య విలేకరులతో మాట్లాడుతూ మూగ, చెవుడు దివ్యాంగురాలైన పొదిలి దేవిక ను దుండగులు యార్లగడ్డ శ్రీకృష్ణ, అతని భార్య సుజాతలు కలిసి 8వ తారీకున దాడి చేస్తే పోలీసులు ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకుపోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. ఆ తర్వాత కారంచేడు పోలీస్ స్టేషన్లోని రూరల్ సిఐని కలిసి దివ్యాంగురాలైన పొదిలి దేవిక మీద దాడి చేసిన దుండగులను 2016 వికలాంగుల హక్కుల చట్టం క్రింద సెక్షన్ 92 ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే పొదిలి దేవికకు న్యాయం జరగని పక్షంలో బాపట్ల జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకొని వెళ్లి అన్ని విధాలుగా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడారు. దివ్యాంగురాలు అయిన దేవికకు అండా దండగా రాష్ట్ర ఎస్సీ నాయకులు కంచర్ల చిట్టిబాబు, బీసీ సంఘాల నాయకులు బాపట్ల రవికుమార్, చేజర్ల సతీష్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

సూర్య
www.suryaa.com



# జిల్లాలో దంచికొట్టిన వాన

- పలు ప్రాంతాల్లో విస్తారంగా కురిసిన వర్షం
- బాపట్ల, చీరాలలోని లోతట్టు ప్రాంతాలు జలమయం
- రహదారులపై నీరు నిల్వతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు



**సూర్యప్రతినిధి బాపట్ల**

బాపట్ల జిల్లాలో వర్షం దిట్టంగా కురిసింది. సోమవారం సాయంత్రం ఒక్కసారిగా మేఘాలు కమ్ముకుని భారీ వర్షం కురిసింది. సుమారు గంటపాటు కురిసిన ఈ వర్షం కారణంగా చీరాల పట్టణంలోని పలు ప్రధాన రహదారులు, వీధులు నీట మునిగిపోయాయి. మసీదు సెంటర్ రోడ్, ముక్కోనపు పార్క్ రోడ్‌తో పాటు తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాల్లో వర్షపు నీరు ఎక్కువగా చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదే విధంగా బాపట్ల ప్రధాన కూడలి అయినా పాత బస్టాండు, రైల్వే స్టేషన్ రోడ్డు, రథం సెంటర్ పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రహదారులపై నిల్వ ఉండటంతో ద్విచక్ర వాహనదారులు జారిపోకుండా జాగ్రత్తగా నడపాల్సి వచ్చింది. కొన్ని చోట్ల వాహనాలు నీటితో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా మసీదు సెంటర్, మున్సిపల్ ఆఫీస్ సమీపం, బస్‌స్టాండ్ చౌరస్తా ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. వ్యాపార కేంద్రాలు, మార్కెట్ ప్రాంతాల్లో నీరు నిలవడంతో పాదచారులు కూడా ఇబ్బంది పడ్డారు. ప్రతి సారి భారీ వర్షం కురిసినప్పుడు ఈ సమస్య పునరావృతమవుతూనే ఉంది. వర్షపు నీరు సరిగ్గా బయటకు వెళ్లే డ్రైనేజీ సదుపాయం లేకపోవడం, కాలువలు శుభ్రం చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వస్తోందని వారు ప్రభుత్వ అధికారుల పనితీరుపై ఆయా ప్రాంతం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు మున్సిపల్ అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని, కాలువలను శుభ్రం చేసి వర్షపు నీరు త్వరగా బయటకు వెళ్లేలా చూడాలని కోరుతున్నారు. అలాగే తక్కువ ఎత్తులో ఉన్న రోడ్లకు శాశ్వత పరిష్కారం చూపి మళ్లీ ఇలాంటి పరిస్థితులు రాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## నాగంబొట్లపాలెంలో పోలేరమ్మకు పొంగళ్లు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగంబొట్ల పాలెంలో పోలేరమ్మ తల్లి కొలుపుల సందర్భంగా సోమవారం అమ్మవారికి గ్రామంలో మహిళలు సామూహిక పొంగళ్లు సమర్పించారు. వేకువ జాము నుండే మహిళలు భక్తి శ్రద్ధలతో పొంగళ్లు పెట్టి సామూహికంగా సాంప్రదాయ బద్ధంగా పలు వాయిద్యాలతో గ్రామోత్సవంగా స్వాములతో కలిసి వెళ్లి మొక్కు లు చెల్లించారు. గ్రామంలో పోలేరమ్మ తల్లి పొంగళ్లు సందర్భంగా గత ఎని మిది రోజుల నుండి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలో భక్తి భావంతో సాంప్రదాయ పద్ధతులలో కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఇక మంగళవారం గ్రామంలో సామూహిక కుటుంబ భోజనాలు నిర్వహిస్తుండటంతో బంధు మిత్రుల రాకతో గ్రామంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు, బంధువులతో కళ కళ లాడుతున్నది.



## ఖరీఫ్‌లో సాగు చేయాల్సిన పంటలపై శిక్షణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్యంపై జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వివి శేషమ్మ భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం వరి, కంది, మొక్కజొన్న, సజ్జ, మిరప పంటలలో విత్తనం వేసిన వద్ద నుండి కోత వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను వివరించారు. తాళ్లూరు మండల వ్యవసాయాధికారి ప్రసాద రావు ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న పలు పథకాల గురించి వివరించారు. ఎంపీటీసీ యామర్తి ప్రభుదాస్, విఏఏలు, ఎన్‌వీ సాయి కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.



## విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయతీ నందు సోమవారం పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలం వాతావరణ మార్పుల వల్ల డెంగ్యూ టైఫాయిడ్, మలేరియా వంటి విష జ్వరాలపై ప్రజలకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త నిలువలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తాగిన కొబ్బరి బోండాలు, ఖాళీ సీసాలు, బాటిల్లు వీధులలో వేయకుండా చూడాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామన్నపేట పంచాయతీ బిల్ కలెక్టర్ అంకదాసు, ఏఎన్ఎం కబీరా, మహిళా పోలీస్ అంబికా, చిన్ని, రజిని, పద్మ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాట రాయుళ్ళు అరెస్టు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం రాజుబంగా రుపాలెం పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న ఐదుగురుని అరెస్టు చేసినట్లు మండల ఎస్సై రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వివరాలు తెలియాజేస్తూ విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి, పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తిసుకోని వారి వద్ద నుండి రూ.5200లు స్వాధీనం చేసుకున్నట్లు తేలియాజేశారు. అసాంఘిక కార్యక్రమాలపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాలానుగుణ వ్యాధులుపై సమీక్షా సమావేశం



అద్దంకి, మేజర్‌న్యూస్: పురపాలక సంఘ కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్ నందు కాలానుగున వ్యాధులపై సమీక్ష సమావేశం సోమవారం ఉదయం జరిగింది. పురపాలక కమిషనర్ రవీంద్ర అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే వ్యాధులను నియంత్రణకై జరుగుతున్న ఇంటింటి సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని, శానిటేషన్ సెక్రటరీ ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సర్వే జరిగే సమయంలో పారిశుధ్య సమస్యలు తమ దృష్టికి వస్తే సమన్వయం కోసం ఇరు విభాగాల సిబ్బంది తమ ఫోన్ నెంబర్లతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హేమ మాధురి మాట్లాడుతూ టార్చ్ లైట్ వెలుతురులోనే డెంగ్యూ, లార్వాను గుర్తించ వచ్చని అన్నారు. మరో వైద్యులు డాక్టర్ గొట్టిపాటి జయసింహ మాట్లాడుతూ వర్షాకాలం ముగిసే వరకు వైద్యఆరోగ్య, పురపాలక సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాల న్నారు. సిబ్బంది సక్రమంగా పని చేసినట్లయితే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని సూచించారు. సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బలరామరెడ్డి, రెండు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పరిష్కార వేదికను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజల సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని రెవిన్యూ డివిజనల్ అధికారిని రామలక్ష్మి కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు సందర్భంగా కార్యాలయంలో బాధితుల వద్ద నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు అర్జీలు అందాయని ఆర్డీఓ తెలిపారు. చుండూరు మండలం వేటపాలెం గ్రామ కాపరుస్తులైన ఏమని కనకా రెడ్డి అనువారు ఏరియా ఎరాటా కొరకు దాఖలు పరిచిన అర్జీ. భట్టిప్రోలుమండలం పెసర్లంక గ్రామ కాపరస్తులైనము మ్మనేని రాఘవరావు అనువారు పెసర్లంక గ్రామం నందు తన భూమి ఉందని సదరు భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా కోరుతూ ఒక అర్జీ. రేపల్లె మున్సిపాలిటీ నుండి దామెర్ల శ్రీనివాసరావు అరవపల్లి గ్రామం నందు భూమిని సర్వే చేసి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీలు వచ్చాయని. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వాటిని చట్ట పరిధిలో పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు ఆర్డీఓ తెలిపారు.

## కనిగిరి ఏఎంసి చైర్మన్‌గా యారవ రమా శ్రీనివాస్



పామూరు, మేజర్‌న్యూస్: కష్టకాలంలోనూ పార్టీ పట్ల నిబద్ధతతో నిలబడి రైతుల సమస్యలను అరిచిన ప్రతిసారి ముందుండి పోరాడిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు యారవ రమా శ్రీనివాస్‌కు కూటమి ప్రభుత్వం గౌరవ స్థానం కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ లను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్త ర్వులు జారీ చేయగా కనిగిరి ఏఎంసీ చైర్మన్‌గా యారవ రమా శ్రీనివాస్ నియమితులయ్యారు. ఇది నా జీవితంలో గొప్ప గౌరవం తన నియా మకంపై హర్షం వ్యక్తం చేసిన ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అరుదైన అవకా శాన్ని నాకు కల్పించారు. నా రాజకీయ ప్రయాణం లో ఇది మరచిపోలేని ఘట్టం. నా మీద విశ్వాసం ఉంచి పదవి కల్పించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసిం హారెడ్డికి మా పార్టీ నాయకత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు. మా నాయకుల సూచ నలు, సలహాలతో ఏఎంసీని రైతులకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దుతానన్నారు. నియోజ కవర్గంలోని ప్రతి రైతు గర్వపడేలా సేవ చేసి వ్యవసాయ రంగాన్ని బలపరచడంలో ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యతను మరింత ముందుకు తీసుకెళ్తా అని యారవ రమా శ్రీనివాస్ తెలిపారు.



## పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌ను కలసిన తోడేటి గోపి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధకశాఖ డైరెక్టరుగా నూతనంగా భాద్యతలు చేపట్టిన టి.దామోదర్ నాయుడును ప్రకాశం జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటిగోపి,సభ్యులు యం.రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం రాష్ట్రపశుసంవర్ధకశాఖ కార్యాలయంలో డైరెక్టరును కలిసిన షీప్ సొసైటీ ప్రతినిధులు దుశ్శాలువాతో సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో గొర్రెల పెంపకందారుల సమస్యలను వారి ఆర్థిక సంక్షేమాభివృద్ధికి ప్రత్యేకదృష్టి పెట్టి సహకరించాలని అదేవిధంగా గొర్రెల కాపరులకు ఋణాలు అందించి భీమాసౌకర్యం కల్పించాలని కోరుతూ గొర్రెలకాపరుల సంక్షేమానికి కృషిచేయాలని పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ దామోదర నాయుడును తోడేటి గోపి, రామకృష్ణ కోరారు.



## బీసీలకు అండ కూటమి ప్రభుత్వం

రేపల్లె మేజర్ న్యూస్: ంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గీత చేనేత రంగం కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, అనగాని శివప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రాయితీ కల్పించడం చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించడం పట్ల స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గానికి ఇచ్చిన వాగ్దానాన్ని సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని, కల్లుగీత కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాపుల్లో 10% రాయితీ కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు డివి రాంబాబు, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు జివి నాగేశ్వరావు, దివి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, తాడిపత్రి మల్లికార్జునరావు, శైలజ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి: జి.గంగాధర్‌గౌడ్





**సూర్య ప్రతినిధి బాపట్ల**

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఇన్చార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్ అధికారులకు సూచించారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ పాల్గొ న్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని తక్షణ మే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సం దర్భంగా మొత్తం 160 వినతులు అందాయి, పలు సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గం చేశారు.మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికా రులకు తెలిపారు.పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించా లని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. స్వాతంత్ర్య దినోత్స వాన్ని ఘన ంగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకో వాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమ లు తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగా హన కల్పించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించే పోలీస్ కవాతు మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడానికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని పలు సూచనలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించేలా ఉండాల న్నారు. అతిథులకు, అధికారులకు గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యాల యంలో విశిష్ట సేవలు అందిస్తున్న అధికారులు, ఉద్యోగులకు అవార్డుల ప్రదానం జరుగుతుంద న్నారు. ఇందుకోసం అన్ని శాఖలలో ఉద్యోగులను గుర్తించి వారి పేర్లను వెంటనే కలెక్టరేట్ కు పంపా లన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించ డానికి ఘనంగా ఆహ్వానించాలన్నారు. వైద్య శిబి రాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అంతరా యం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల న్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడానికి జిల్లాలో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యక్తుల, సంస్థల వివరాలను తెలుపవలసిందిగా ఆయన అధికారులకు సూచించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించే వినూత్న కార్యక్రమాలలో జాతీయ జెండా ప్రస్ఫుటంగా కనిపించే విధంగా ఫోటోలు తీసి www.har ghar tiranga.com వెబ్సైట్ నందు నమోదు చేయాలని ఆయన తెలిపారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నా దేశం - నా జెండా అనే అంశంపై వ్యాసరచన పోటీలు, పెయింటింగ్ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మండల స్థాయి విజేయతలకు జిల్లాస్థా యిలో పోటీలు నిర్వహించి విజేయతలైన వారికి ఆగస్టు 15వ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల స్థాయి లో విజేయతలైన విద్యార్థులతో వారు వేసిన పెయిం టింగ్ లతో, జాతీయ జెండాలతో స్థానిక కలెక్టరేట్లో ప్రదర్శన నిర్వహించారు. బాపట్ల, భీమవారిపాలెం, ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాల యం వారు రాఖీ పండుగ సందర్భంగా ఇన్చార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు మరియు ఉప కలెక్టర్ లవన్న లకు రక్షాబంధన్ కట్టారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే: ఎస్పీ దామోదర్





ఒంగోలు, మేజర్‌న్యూస్: మద్యం తాగి వాహ నాలు నడిపితే జైలుకేనని జిల్లా ఎస్పీ ఏఆర్ దామో దర్ అన్నారు. ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. ఒంగోలు నగరంతో పాటు జిల్లావ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్షలు చేసి డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేస్తున్నారు. డ్రంకన్ డ్రైవింగ్ టెస్ట్‌ల్లో పట్టుబడిన వారిని సోమవారం కోర్టు ముందు హాజరుపరచగా వారు జైలు శిక్ష విధించారు. బేస్తవారిపేట పోలీస్ పరిధిలో డ్రంకన్ డ్రైవింగ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఐదు గురిని గిద్దలూరు కోర్టులో హాజరపరచగా గిద్దలూరు అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి భరత్ చంద్ర డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నలుగురికి రూ 10,000 రూపాయలు చొప్పున జరిమానా, వారిలో ఒకరికి 5 రోజులు, ఒకరికి 7 రోజులు, ఒకరికి 10 రోజులు, ఇద్దరికీ 20 రోజుల చొప్పున జైలు శిక్ష విధించారు. మద్యం తాగినప్పుడు వాహ నాలు నడపవద్దని, వాహనదారులు తమ కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించ కుండా వాహనాలు నడపాలని, ప్రమాదాలకు గురికావద్దని, ఇతరులను ప్రమాదంలో పడేయవద్దని ఎస్పీ ప్రజలను కోరారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, డ్రంకన్ డ్రైవింగ్ టెస్ట్‌లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరచి జరిమానా జైలు శిక్ష విధించేలా చేస్తామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, హెల్మెట్‌పై, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై ఎం.వి చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి, అలాగే, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

# బాబు షూరిటీ - మోసం గ్యారంటీలో ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని త్రిపురాంతకం మండలంలో ఎర్రగొండపాలెం వైయస్సార్ పార్టీశాస నసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్య క్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని మండల కేంద్రమైన త్రిపురాంతకంలోని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం సెంటర్లో దివంగత ముఖ్యమంత్రిడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే చంద్రశేఖర్ స్థానిక ఎంపీపీ ఆళ్లసుబ్బమ్మ మాజీ ఎంపీపీఆంజనేయ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుబ్బా రావు, మండల నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైయస్సార్ పార్టీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ జోహార్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటూ ఆనంద ఉత్సాహాలతో వెళ్లి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుండి ప్రధాన రహదారిలో మోటారు సైకిళ్లపై ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్, మండల పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి మండలంలోని 24 గ్రామ పంచాయతీలలోని నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో వచ్చి ర్యాలీ నిర్వహించి ఎర్రగొండపాలెం రోడ్డు లోని శ్రీ పార్వతి సమేత స్వామి ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో సభకార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడు తూ అధికారంలోకి వచ్చేందుకు ఆశావాహులైన ప్రజలను మభ్యపెట్టి సూపర్ సిక్స్ అంటూ అమ్ములు గాని హామీలు ఇచ్చి అధికారాన్ని చేజిక్కించుకొని నేడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోగా చేతులెత్తేసి అధికారాన్ని కొనసాగిస్తున్నారని ఇలాంటి వారిని మోసం చేశారని కాక మంచి వారుఅని ఎలా అంటారని దీనినే బాబు షూరిటీ మోసం గ్యారంటీ అంటారని ఈ కార్యక్రమాన్ని త్రిపురాంతకంలో ఏర్పాటు చేయడం జరిగిందని సభాముఖంగా ప్రభుత్వ వైఫల్యాలను విమర్శించారు.

## రైళ్లు రద్దు కావటంతో అదనపు బస్ సర్వీసులు

**డిపో మేనేజర్ ఎస్ సునీల్ కుమార్**



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నుండి వివిధ ప్రాంతాలకు వెళ్ళు రైళ్లు తాత్కాలికంగా రద్దు కావటంతో రేపల్లె నుండి తెనాలి గుంటూరు వెళ్ళుటకు ఏ.పి. ఎస్.ఆర్.టి.సి ప్రయాణికుల కోసం అదనపు బస్సులను నడుపుతున్నట్లు రేపల్లె డిపో మేనేజర్ ఎస్. సునీల్ కుమార్ తెలిపారు. రేపల్లె, తెనాలి, గుంటూరు-1 డిపోల నుండి అదనపు బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం నడుపుతున్నామన్నారు. ప్రయా ణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు ఏర్పాటు చేశామని కావున ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డిపో మేనేజర్ సునీల్ కుమార్ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.



## భట్టిప్రోలులో సుపరిపాలనలో తొలి అడుగు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామములో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము లో భాగంగా 216 బూత్ లో ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను యాప్ నందు అప్డేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో హైటెన్షన్

**హత్యకేసులో నిందితుడిపై కారం చల్లి, దాడి చేసి ప్రత్యర్థులు పరారీ**



దర్శి, మేజర్‌న్యూస్: కోర్టుకు హాజరై తిరిగి వస్తున్న ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామానికి చెందిన బాపిరెడ్డిపై ప్రత్యర్థులు దాడి చేసిన ఘటన సోమవారం జరిగింది. అదే గ్రామానికి చెందిన కిష్టపాటి వెంగళరెడ్డి బస్టాండులో కారంపొడి చల్లి ఇనుపరాడితో దాడికి యత్నంచేయటంతో ప్రయాణికులు కేకలు వేయడంతో ప్రత్యర్థులు పరారయ్యారు. బాధితుడు వెంటనే స్థానిక కోర్టుకు వెళ్లగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని జడ్జి ఆదేశించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## పామూరులో పండుగ వాతావరణం

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యారవ రమా శ్రీనివాస్ నియామకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో జారీ చేసిన సందర్భంగా టీడీపీ శ్రేణుల్లో హర్షం వెల్లివిరిసింది. టిడిపి నాయకుడు పిడుగు శ్రీను ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మమ్మీ డాడీ సెంటర్‌లో టపాసులు పేల్చి, స్వీట్లు తినిపిస్తూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రైతుల కోసం అహర్నిశలు కష్టపడ్డ నాయకుడికి గౌరవం రావడం ప్రతి కార్యకర్తకు ఆనందం కలిగిస్తోందన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు షేక్ గౌస్ బాషా, వాయినేని రాఘవ, డోలా శేషాద్రి, గుత్తి మహేష్, పత్తు మస్తాన్, గోళ్ళ వీరబాబు, కావేరి రసూల్, ఆర్ఆర్ రఫీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి: అంగలకుర్తి ప్రసాద్

## – వేషధారణలతో కళాకారుల భారీ ప్రదర్శన, 'మీకోసం'లో డిఆర్వోకి వినతి –



ఒంగోలు, మేజర్‌న్యూస్: కళాకారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ కోరారు. సోమవారం సమస్యల పరిష్కారానికై ఒంగోలు నగరంలో కళాకారులు వివిధ వేషదారణలతో భారీ ర్యాలీ చేపట్టారు. ముందుగా సివిఎన్ రీడింగ్ రూమ్ వద్ద ఉన్న ఘంటసాల వెంకటేశ్వరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుండి నెల్లూరు బస్టాండ్ వరకు భారీ ర్యాలీతో చేపట్టారు. మార్గమధ్యలో ఉన్న రంగస్థలం నటులు క్రీ.శే బండారు రామారావు, డివి సుబ్బారావు విగ్రహాలకు పూలమాలలు వేసి అక్కడినుండి ప్రకాశం భవనం వద్ద కళా ప్రదర్శనలతో హోరెత్తించారు. తదుపరి అక్కడున్న టువంటి గుర్రం జాషువా విగ్రహానికి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్పందనలో డిఆర్వోను కలిసిన సమస్యల గురించి వివరించి వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా కళాకారుల కు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసి నివాస స్థలాలు ఇవ్వాలి, ప్రభుత్వ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి, ప్రతీ కళాకారునికి బస్సు ఛార్జీ నుండి రాయితీ కల్పించాలి, ఇంకా అనేకమైన న్యాయ బద్దమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో మీ సమస్యలను పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పౌరాణిక రంగస్థల కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు వి.ఎస్ రెడ్డి, శ్రీ వీరాంజనేయ నాట్యమండలి కార్యదర్శి మాకా ఆంజనేయులు, ది ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య అధ్యక్షులు ఎస్‌కె బాబు, అనంతలక్ష్మి, గూడూరి సుధారాణి, యశోద, శ్రీదేవి, మెడిసల మల్లికార్జునరావు, పొదిలి బాల గురవయ్య. తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సిని వెంటనే ప్రకటించాలి: కిరణ్ కుమార్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సీని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి కోరారు. 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమంలో సోమవారం జిల్లా ఖజానా కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కిరణ్ కుమార్‌రెడ్డి కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సీని వెంటనే ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి వరకుమార్, కోశాధికారి రంగారెడ్డి, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ రజిత, మానస, సంఘ నాయకులు జల్లా చంద్రశేఖర్, కొనికి శ్రీనివాసులు, నివేదిత, అలెక్స్, సుజాతలతో పాటు ట్రెజరీ ఉద్యోగులు దేవరాజు, సురేష్, సుబ్బారావు, నితీష్ రెడ్డి, ఉమామహేశ్వర రావు, వందన శ్రీనివాసరావు, శ్రీ లక్ష్మి, ఆంజనే యులు, శ్రీనాథ్ వెంకటేశ్వర్లు వేముల సుబ్బారావు, కే.రవికుమార్, వెంకట్రావు, నారాయణమ్మ, అంజలి, బాబావాలి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



మార్టూరు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొలలపూడి శ్రీరామయాలం 13వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. స్వాములు వారి విగ్రహాలను ప్రత్యేక అలంకరించారు. ఉదయాన్నే భక్తులు భక్తి శ్రద్ధలతో దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ట్రస్ట్ చైర్మన్ సూరగని గంగారావు, పూజారి శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

## 13న వాహనాల వేలం

దర్శి, మేజర్‌న్యూస్: వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను ఎస్పీ ఆరు దామోదర్ ఆదేశాల మేరకు వేలం నిర్వహించనున్నట్లు దరిశి ఎస్ఐ ఎం.మురళి తెలిపారు. ఈనెల 13న దర్శి పోలీస్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ఆసక్తి గలవారు వాహనాలు వేలంపాటలో పాల్గొనవచ్చునని ఎస్సై మురళి కోరారు.

## 20 నుంచి జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### –సిపిఐ కార్యదర్శి రత్నం పిలుపు

పొదిలి,మేజర్ న్యూస్: ఒంగోలు నగరంలో ఈనెల 20 నుంచి 25 తేదీ వరకు జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పొదిలి సిపిఐ కార్యదర్శి వెంకటరత్నం పిలుపునిచ్చారు. సోమవారం పొదిలికి ప్రజానాట్య మండలి ప్రచార కళాజాత వచ్చిన సందర్భంగా పొదిలి విశ్వనాధపురం, పెద్ద బస్టాండ్,చిన్న బస్టాండ్ సెంటర్లో ప్రచార కళజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రదమంగా రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ముఖ్యంగా 23న జరిగే బహిరంగ సభకు ప్రతి సభ్యుడు కుటుంబ సమేతంగా తరలి వెళ్లాలని కోరారు. కోలాటం, గేయాలు ఎంతో అక్కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాకారులు అనంతలక్ష్మి, డప్పు శ్రీను, లక్ష్మి, సిపిఐ నాయకులు పీవీ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ ఆన్స్ కాలేజ్‌లో ప్రారంభమైన రియల్ ట్కెమ్ అప్లికేషన్స్‌పై వర్క్‌షాపు



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు సివిల్ ఇంజినీరింగ్ విద్యార్ధులకు రియల్ ట్కెమ్ అప్లికేషన్స్‌పై 2 రోజుల వర్క్ షాపును ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ వారి ఆధ్వర్యంలో రియల్ ట్కెమ్ అప్లికేషన్స్‌పై 2రోజుల వర్క్ షాపును ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్‌షాపు సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి వివిధ రంగాలలో నిష్ణాతుల్కైన అధ్యాపకులు, రాష్ట్ర ప్రభుత్వములో పనిచేసే ఇంజినీరింగ్ నిపుణులచే రియల్ ట్కెమ్ అప్లికేషన్స్ పై అవగాహన కల్పించనున్నట్లు సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.టి.కిరణ్ కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాపు బి.టెక్ నందు రెండవ, మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్ధులకు వాటర్ రిసోర్స్ ఇంజినీరింగ్, రివర్ నెట్‌వర్క్, రిమోట్ సెన్సింగ్ మొదలగు ఆధునిక సివిల్ ఇంజినీరింగ్ అప్లికేషన్స్‌పై అవగాపన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్ షాపునందు డా.సి.సుబ్బారావు, డ్కెరక్టర్ (ఆర్ అండ్ డి, అక్రిడిటేషన్స్) సివిల్ ఇంజినీంగ్ అధ్యాపకులు, బి.టెక్ నందు రెండవ, మూడవ, నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్ధులు పాల్గొంటున్నారు. ఈ వర్క్ షాపునకు డా.జి.విజయ్ కుమార్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.

## పిఎసిఎస్‌లకు పర్సన్ ఇంచార్జ్‌లు నియామకం





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాలుగు పిఎసిఎస్ సొసైటీలకు అధ్యక్షులను, పర్సన్స్‌ను ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముండ్లమూరు పిఎసిఎస్ అధ్యక్షులుగా ముండ్లమూరు గ్రామానికి చెందిన మేదరమెట్ల వీరనారాయణను, పర్సన్స్‌గా వేంపాడుకు చెందిన బోడపాటి చిన్న వెంకటరావు, తమ్మలూరు గ్రామానికి చెందిన ఆకుమల్ల కృష్ణారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అదే విధంగా మారెళ్ళ పిఎసిఎస్ చైర్‌పర్సన్‌గా బుర్రి అంజయ్య, పర్సన్స్‌గా తాళ్లూరు వెంకటేశ్వర్లు, గోరంట్ల సాయిబాబు, ఉమామహేశ్వరపురం కాటూరి గురవయ్య, పర్సన్స్‌గా మైలా శ్రీనివాస్ రావు, బొట్ల హనుమంతరావు, బొప్పూడి వారిపాలెం పిఎసిఎస్ చైర్ పర్సన్‌గా కొండారు రామాంజనేయులు, పర్సన్స్‌గా ఆళ్ళ నరసింహారావు, చావ శ్రీనివాసరావులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు. తమను పిఎసిఎస్ చైర్‌పర్సన్‌గా, పర్సన్స్‌గా నియమించటానికి సహకరించిన దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లకు, మండలంలోని టిడిపి నాయకులకు పర్సన్ ఇంచార్జ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## కనిగిరిలో రైతు సంబర సభను విజయవంతం చేయండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచినందుకు మంగళవారం ఉదయం 9గంటల నుంచి రైతు సంబర సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరు కానున్నారు. ఈ సందర్భంగా అమరావతి గ్రౌండ్స్ నుంచి ట్రాక్టర్లుతో ర్యాలీ ప్రారంభమై పామూరు బస్టాండ్, ఒంగోలు బస్టాండ్ మీదుగా ఏఎంసి వరకు జరుగును. రైతులు, కూటమి శ్రేణులు, వైట్ షర్ట్ ధరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.